గిర్మాజీపేట: కృష్ణాకాలనీ కళాశాలలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నల్లబెల్లి: మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు

ఖానాపురం: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న

సంగెం : తహసీల్దార్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎస్సై నరేశ్

వర్ధన్నపేట : ఉప్పరపల్లి పాఠశాలలో..

పర్వతగిరి: ఎంపీడీఓ శంకర్‌నాయక్, సిబ్బంది నివాళి

కాళోజీకి ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం సోమవారం జిల్లా వ్యాప్తంగా జరిగాయి. పలువురు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు కాళోజీ రచనలు, తెలంగాణ యాస గురించి వివరించి కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడి పలుకుల భాష కాదు.. పలుకుబడుల భాష కావాలంటూ కాళోజీ వ్యవహారిక భాషకు పట్టం కట్టారని తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వ విద్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైస్ చాన్స్‌లర్ కరుణాకర్‌రెడ్డి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్యారాణి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రత్యూష, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. – నమస్తే, నెట్‌వర్క్

చెన్నారావుపేట : ఉప్పరపల్లిలో మాట్లాడుతున్న హెచ్ఎం జయ

రాయపర్తి: తహసీల్దార్ నివాళులు

గీసుగొండ: మండల పరిషత్‌లో..

చెన్నారావుపేట : నివాళులు అర్పిస్తున్న ఎంపీడీఓ శ్రీవాణి

పోచమ్మమైదాన్: చార్‌బౌళి పాఠశాలలో..

చెన్నారావుపేట : నివాళులర్పిస్తున్న కంది గోపాల్‌రెడ్డి

నర్సంపేట : ఎంపీడీఓ కార్యాలయంలో..

నర్సంపేట : మాట్లాడుతున్న కౌన్సిలర్ వేముల సాంబయ్య

గిర్మాజీపేట: కాశీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాలలో నివాళి

నర్సంపేట : బాలాజీ టెక్నో స్కూల్‌లో తెలంగాణభాషా దినోత్సవం


దుగ్గొండి: కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పోచమ్మమైదాన్: మాట్లాడుతున్న సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్‌రావు

కాళోజీ హెల్త్ వర్సిటీలో వీసీ కరుణాకర్‌రెడ్డి నివాళి

శ్రీనివాస్‌కు మాజీ ఎమ్మెల్యే సన్మానం

శ్రీనివాస్‌కు స్వీట్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

గిర్మాజీపేట, సెప్టెంబర్ 9: ఆర్య వైశ్య జిల్లా మహాసభల జిల్లా అధ్యక్షుడిగా దుబ్బ శ్రీనివాస్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం ఆయన రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను శివనగర్‌లోని తన ఇంటివద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేందర్‌కు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపించారు. రాష్ట్ర కార్యదర్శి అశోక్, శ్రీనివాస్‌లను శాలువాలు కప్పి సత్కరించారు.

ఎస్టీ కళాశాల వసతి గృహానికి రోడ్డు వేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 9: రాజుపేట శివారులోని ఎస్టీ కళాశాల వసతి గృహానికి సీసీ రోడ్డు వేయాలని ఏబీఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్, డీవైఎఫ్ఐ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, బొట్ల నరేశ్, జన్ను రమేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం నర్సంపేట ఎంపీడీఓకు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఎస్టీ కళాశాల వసతిగృహంలో 140మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని పలు కళాశాలల్లో సీట్లు పొంది ఈ వసతిగృహంలో ఉంటున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన రోడ్డు నుంచి వసతిగృహం వరకు బురద ఉండగా విద్యార్థులు రోజూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హాస్టల్ సామగ్రి తెచ్చే వాహనాలు బురదలో దిగబడుతున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి సీసీ రోడ్డు వేయాలని కోరారు. వినయ్‌కుమార్, రఘుపతి, ప్రశాంత్, శివ, మల్లికార్జున్, సంపత్, హరిబాబు, గిరిబాబు పాల్గొన్నారు.

10 నుంచి సాయుధ పోరాట ఉత్సవాలు

నర్సంపేట, సెప్టెంబర్ 9: ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేటలో ఎంసీపీఐయూ ఓంకార్ భవన్‌లో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ మతోన్మాద అవినీతి అవకాశవాద దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దిక్సూచీ వంటిదన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలను పీల్చి పిప్పి చేసిన నైజాం రాజాకార్లకు, పటేల్ పట్వారీ వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రజానీకం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పోరాడి నిజాం నవాబును తరిమికొట్టారని తెలిపారు. నాయకులు గోనె కుమారస్వామి, నర్ర ప్రతాప్, కుసుంభ బాబురావు, వంగాల రాగసుధ, నాగెల్లి కొమురయ్య, కన్నం వెంకన్న పాల్గొన్నారు.

చెరువుకొమ్ముతండాలో కూలిన ఇల్లు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 9: వర్షాలకు మండలంలోని చెరువు కొమ్ముతండాకు చెందిన దివ్యాంగుడు బోడ ఈర్యకు చెందిన ఇల్లు కూలింది. బీఆర్ఎస్ మండల నాయకుడు బోడ బద్దూనాయక్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తమను ఆదుకోవాలని కోరారు.

నేత ఉత్పత్తులు కొనుగోలు చేయాలి

సీఎంకు దర్శిస్ అందజేస్తున్న వెంకటేశ్వర్లు

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 9: చేనేత సహకార సంఘాలు, మాస్టర్ వీవర్స్ వద్ద ఉన్న చేనేత ఉత్పత్తుల నిల్వలను కొనుగోలు చేసి, వరదల్లో నిరాశ్రయులైనవారికి అందజేయాలని టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. హైదరాబాద్‌లో సోమవారం సీఎంను కలిసి చేనేత కార్మికుల సమస్యలను వివరించారు. నేతన్నలు ఉత్పత్తి చేసిన బెడ్‌షీట్స్, కార్పెట్లు, లుంగీలు, టవల్స్ నిల్వలు పేరుకపోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నేత ఉత్పత్తులను కొనుగోలు చేసి, వరద బాధితులకు అందించి చేనేతలను ఆదుకోవాలని కోరారు. చేనేత బీమా పథకాన్ని 75 ఏళ్ల వరకు వర్తింపజేయాలని, సంఘాలకు తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని, నేత కార్మికులకు ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ పథకం, అంత్యోదయ పథకం కింద 35 కిలోల బియ్యం పంపిణీ చేయించాలని విజ్ఞప్తి చేశారు.

వివాహిత ఆత్మహత్య

స్వాతి(ఫైల్)

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 9: అత్తింటి వేధింపులు భరించలేక ఓ వివాహిత పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఏనుమాముల పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ మండ లం పైడిపల్లికి చెందిన రావిరాకుల స్వాతి, అదే గ్రామానికి చెందిన నిరంజన్‌తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప, బాబు ఉన్నారు. పెళ్లయిన కొంతకాలం తర్వాత భర్త, అత్త వరకట్నం కోసం వేధించేవారు. పెద్దమనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీ జరిగినా భర్త ఆమెను వేధింపులకు గురిచేసేవాడు. దీంతో ఆమె జీవితంపై విరక్తిచెంది ఈనెల 5న సాయంత్రం ఇంటి వద్ద గడ్డిమందు తాగింది. ఈ విషయం తల్లికి చెప్పగా ఆమెను ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. మృతురాలు తల్లి తలకోట్ల యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 9: పెండింగ్ స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య సోమవారం సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరం పంపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. మార్త యాదగిరి, ఇనుగాల రవి పాల్గొన్నారు.

సీకేఎం సూపరింటెండెంట్‌కు వినతి

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్ 9: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీకేఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిలకు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. సోమవారం సూపరింటెండెంట్‌ను చాంబర్‌లో కలిసిన సిబ్బంది తమ సమస్యలను వివరించారు. ప్రతి నెల 10వ తేదీలోగా జీతభత్యాలు, జీతభత్యాల వివరాలతో పే స్లిప్‌లు అందించాలని, ఈఎస్ఐ కార్డుల్లో కుటుంబసభ్యుల పేర్లను చేర్చాలని, ఏటా యూనిషాం అందజేయాలని కోరారు. సీకేఎం హాస్పిటల్ సెక్యూరిటీ, సానిటేషన్, పేషెంట్‌కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

మండపాల వద్ద భక్తిపాటలే వేయాలి

సంగెం, సెప్టెంబర్ 9: వినాయక మండపాల వద్ద భక్తిపాటలు మాత్రమే వేయాలని పర్వతగిరి సీఐ రాజ్‌గోపాల్ అన్నారు. మండలంలోని రాంచంద్రాపురం, గవిచర్ల గ్రామాల్లోని వినాయక మండళ్ల వద్ద ఆయన నిర్వాహకులతో మాట్లాడారు. రాంచంద్రాపురంలోని వినాయక మండలి సభ్యులు సీఐ, ఎస్సైలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. సంగెం ఎస్సై ఎల్.నరేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్/వరంగల్, సెప్టెంబర్ 9: ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్‌కు 80 మంది తమ సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు సమర్పించారు. అందులో రెవెన్యూశాఖకు చెందినవి 34, ఈఏఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన 17 ఉన్నాయి. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్డీవో కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు. కాగా, కలెక్టరేట్‌లో కాళోజీ నారాయణరావు జయంతి నిర్వహించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాగా, కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మొత్తం 54 వినతులు వచ్చాయి. అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతం ఉర్సు చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ మరుపత్త రవి కోరారు. శివనగర్ గణపతి కాలనీలో కనీస వసతులు లేవని కాలనీ వాసులు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు.

ఆర్ఎంపీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఆర్ఎంపీ, పీఎంపీల నిరసన ర్యాలీ

నర్సంపేట, సెప్టెంబర్ 9: మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆర్ఎంపీలు, పీఎంపీలకు తగిన శిక్షణ ఇచ్చి గుర్తించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు హరిబాబు, తాడబోయిన స్వామినాథం డిమాండ్ చేశారు. సోమవారం నర్సంపేటలోని వరంగల్ జిల్లాలోని ఆర్ఎంపీలు, పీఎంపీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి వరంగల్ రోడ్డు కూడలి వరకు నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీలు, పీఎంపీలపై మెడికల్ కౌన్సిల్ అక్రమంగా కేసులు పెడుతోందని, నాన్ బెయిలబుల్ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తోందని, ఆర్ఎంపీలపై జిల్లా వైద్యాధికారుల దాడులు వెంటనే నిలిపివేయాలని కోరారు. ర్యాలీ అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగవెల్లి కిరణ్, జిల్లా అధ్యక్షుడు నరేంద్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రమేశ్, ఉపాధ్యక్షుడు పెండ్యాల సదానందం, మామిడాల రాజిరెడ్డి, మధు, రవి, ప్రధాన కార్యదర్శి పసరగొండ రమేశ్, జీవన్, రవీందర్, ఈశ్వరయ్య, సిరాజుద్దీన్, రహిముద్దీన్, చంద్రమౌళి, కిరణ్, సుధాకర్, నరేశ్ పాల్గొన్నారు.

నర్సంపేట: నర్సంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు, పీఎంపీలు

గ్రామాల్లో వైద్య సేవలు బంద్

చెన్నారావుపేట/ పర్వతగిరి/ దుగ్గొండి: ఆర్ఎంపీలపై మెడికల్ కౌన్సిల్ అధికారులు దాడులు చేసి, కేసులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసనగా మూడు రోజుల పాటు అన్ని గ్రామాల్లో వైద్యసేవలు బంద్ చేశారు. ఈమేరకు గ్రామాల్లో ఆర్ఎంపీలు రోగులకు సూదులు వేయొద్దని, గ్లూకోజ్ బాటిల్స్ పెట్టొద్దని ఆంక్షలు పెట్టడాన్ని, ఆర్ఎంపీలపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలు సహకరించాలని పర్వతగిరి మండల అధ్యక్షుడు జీ.ఏకాంబ్రం కోరారు. ఆర్ఎంపీ, పీఎంపీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. దుగ్గొండి మండలంలోని ఆర్ఎంపీలు గిర్నిబావి నుంచి నర్సంపేట వరకు బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు.

12న మినీ జాబ్‌మేళా

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 9: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 12న వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 50, ఎస్ బ్యాంకు హైదరాబాద్‌లో 20, ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 20, శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్‌లో 50 వేర్వేరు ఉద్యోగాలను భర్తీ చేస్తారని వివరించారు. 22 నుంచి 30 ఏళ్ల వయసు, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు గురువారం హాజరు కావాలని సూచించారు. వివరాలకు సెల్ నంబర్‌కు 7093168464 సంప్రదించాలని తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కరీమాబాద్, సెప్టెంబర్ 9: నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్, హిందీ, గణితశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులు బోధించేందుకు గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. యూజీసీ నిబంధనల ప్రకారం సంబంధిత పీజీలో 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ 50శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. నెట్, సెట్, స్లేట్, పీహెచ్‌డీ అరులకు ప్రాధాన్యం ఉంటుంని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 12 సాయంత్రం 5 గంటల్లోగా అందజేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, సెప్టెంబర్ 9: పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్, డిగ్రీ, డీఈడీ, బీఈడీ, పాలిటెక్నిక్, ఐటీఐ చేసే దివ్యాంగ విద్యార్థులతో పాటు 2024–25 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొందిన దివ్యాంగ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జే హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు http:// telanganaepass. cgg. gov. in వెబ్‌సైట్ ద్వారా డిసెంబర్ 31లోగా దరఖాస్తు చేసి, ప్రింట్ సంబంధిత కళాశాలలో అప్పగించాలని సూచించారు.

పదహారో రోజుకు చేరిన దీక్ష

గీసుగొండ, సెప్టెంబర్ 9: బీసీ రిజర్వేషన్ అమలు కోసం మండల కేంద్రానికి చెందిన చాపర్తి కుమారస్వామి తన నివాసంలో చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష సోమవారం 16వ రోజుకు చేరింది. దీక్షకు రజక సంఘం జిల్లా నాయకుడు కత్తెరపల్లి వేణు సంఘీభావం తెలిపారు. ప్రసాద్, రాజయ్య, ఆగయ్య, వేణు, వెంకటేశ్, రవి పాల్గొన్నారు.

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అనిల్‌కుమార్

పోచమ్మమైదాన్ : అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నరేంద్రకుమార్

ఖిలావరంగల్: అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ సువర్ణ

వినాయక మండపాల వద్ద అన్నదానాలు

వరంగల్ చౌరస్తా/ పోచమ్మమైదాన్/ ఖిలావరంగల్/ సంగెం, సెప్టెంబర్ 9: గణేశ్ నవరాత్రుల్లో సోమవారం జిల్లాలోని పలు మండపాల వద్ద అన్నదానం చేశారు. శ్రీరత్న గర్భ గణపతి ఆలయంలో దయానంద్‌కాలనీ వాసి ఉట్ల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని 27వ డివిజన్ కార్పొరేటర్ సీహెచ్ అనిల్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పోలయ్య, కార్యదర్శి రాంబాబు, కోశాధికారి హరికృష్ణ, ఆలయ పూజారి నాగేశ్వర శర్మ పాల్గొన్నారు. వరంగల్ కాశీబుగ్గలో వర్తక సంఘం ఆధ్వర్యంలో భక్తులకు రవ్వ కేసరి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కృష్ణమూర్తి, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, గుళ్లపల్లి రాజ్‌కుమార్, గోరంటల మనోహర్, ఓరుగంటి కొమురయ్య పాల్గొన్నారు. 37వ డివిజన్ గిరిప్రసాద్‌నగర్‌లోని గణపతి మండపం వద్ద కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోగి సురేష్, ఎండీ ఉల్ఫత్, రంజిత్, నరేష్, యాదగిరి, శ్రీను పాల్గొన్నారు. సంగెం మండలం గవిచర్లలోని రామలింగేశ్వరాలయంలో వినాయక మండపం వద్ద మహాన్నదానం ఘనంగా నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి, సీతారామచంద్రస్వామి ఆలయాల్లో గూడ లక్ష్మీవెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దొనికల రమా శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంజీఎం పీడియాట్రిక్ వార్డులో శిశువును చేర్చుతున్న వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, పోలీస్ సిబ్బంది

శిశువు కిడ్నాప్ కథ సుఖాంతం

- నిందితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- శిశువును ఎంజీఎం దవాఖానలో అడ్మిట్

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్9: రెండు రోజుల క్రితం చందా కాంతయ్య మెమోరియల్(సీకేఎం) హాస్పిటల్‌లో కిడ్నాప్‌కు గురైన శిశువును ఇంతేజార్‌గంజ్ పోలీసులు గుర్తించి, నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. ఇంతేజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సీకేఎం హాస్పి టల్ నుంచి శిశువును కిడ్నాప్ చేసిన మహిళ ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆత్రం సునీత(అలియాస్ నిర్మల)(40)గా నిర్ధారించాం. సాంకేతికత ఆధారంగా సెల్‌ఫోన్ లొకేషన్ గుర్తించిన ప్రత్యేక బృందం నిందితురాలిని అదుపులోకి తీసుకుంది. ఆమె వద్ద ఉన్న శిశువు ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ ఆధ్వర్యంలో ఎంజీఎం పీడియాట్రిక్ వార్డులో చేర్చారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మంగళవారం విడుదల చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటా

రాయపర్తి/పర్వతగిరి, సెప్టెంబర్ 9: బాధిత కుటుంబాలను ఆదుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బంధన్‌పల్లిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎలుకపల్లి రమేశ్ తండ్రి సోమయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బంధన్‌పల్లి తండాలో మృతిచెందిన భూక్యా మంగమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పార్టీ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, భూక్యా దీప్లానాయక్, పూస మధు, ఎల్లస్వామి పాల్గొన్నారు. పర్వతగిరికి చెందిన మాజీ కార్పొరేటర్ పిన్నింటి దశరథ రామారావు దశదిన కర్మ సోమవారం జరగ్గా బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం పరామర్శించారు. పర్వతగిరి పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడ్గుల రాజు, చింతపట్ల సోమేశ్వర్‌రావు, గోనె సంపత్, మెరుగు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాయపర్తి: బంధన్‌పల్లిలో సోమయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దయాకర్‌రావు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్